

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలి : కలెక్టర్

మహబూబ్ నగర్ : విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు చదివే విద్యార్థులు ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ పిలుపునిచ్చారు. శనివారం పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ బోధనలను, ఆలోచనలను గుర్తు చేస్తూ విద్యార్థులు సంత్ సేవాలాల్ మహారాజ్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్ ,రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు ,ఓఎస్డి డాక్టర్ మధుసూదన్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజకుమార్, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ మాధవి పాల్గొన్నారు.




సాగునీరందేనా ?

- తాగునీటికి అనుమతులు ఇచ్చిన గ్రీన్ ట్రిబ్యునల్
- సుప్రీం కోర్టు తీర్పుతో పాలమూరు రంగారెడ్డికి ఊరట
- 120 టీఎంసీలకు 7.15 టీఎంసీలకు అనుమతులు
- సాగునీటిపై అడ్డంకులు తొలగించాలి : నాయకులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను తెలంగాణ ప్రభుత్వం మొదట రూ.35,200 కోట్లతో మొదలు పెట్టారు. తద్వారా 120 టీఎంసీల నీటిని పంపింగ్ చేసి 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాల్సి ఉంది. పనులు జరుగుతున్న క్రమంలో ఏపీ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి పథకంను ఆపాలని గ్రీన్‌ట్రిబ్యునల్‌లో కేసు వేసింది. నదీ జలాల పంపిణీ పూర్తి గాకముందే అదనంగా జలాలు ఎలా వాడుతారనేది వారి వాదన. నది జలాల పంపిణీ అయ్యే వరకు తాగునీటికోసం పనులు చేసుకోవచ్చన్న తీర్పుతో కొంత ఊరట ఇచ్చింది. దీంతో సాగునీటి విషయంలో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఉమ్మడి జిల్లా బీడు భూములకు సాగునీరు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను మొదలు పెట్టింది.పర్యావరణ అనుమతులు లేకుండా పనులు మొదలు పెట్టారని కోర్టు చీవాట్లు పెట్టింది.అయితే ప్రభుత్వం కోరినట్లు తాగునీటి కోసం పథకాన్ని వాడుకోవచ్చని సిప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే 120 టీఎంసీల నీటిని వాడుకోవాల్సి ఉండగా కేవలం 7.15 టీఎంసీలను తాగునీటి కోసం వాడవచ్చని తేల్చి చెప్పింది. అయితే సాగునీటి కోసం మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు కోర్టు తీర్పుతో ప్రాజెక్టు లక్ష్యం నెరవేరే అవకాశాలు లేవని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు.

మొదట అనుమతులు ఉన్నాయని కేసీఆర్ అబద్దాలు



పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను మొదలు పెట్టినప్పుడు ప్రాజెక్టుకు అనుమతులు ఉన్నాయని చెప్పారు. తీరా సుప్రీంకోర్టు తీర్పుతో ప్రభుత్వం అవాక్కయ్యింది. సుప్రీంకోర్టు మానవతా దృక్పదంతోనే తాగునీటి అనుమతులిచ్చింది. ఇందులో ప్రభుత్వ జోక్యం ఏమీ లేదు. దేశ రాజకీయాల గురించి మాట్లాడుతున్న సిఎం కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి విషయంలో ఏపీ సీఎం జగన్‌తో మాట్లాడితే సమస్య పరిష్కారం అవుతోంది. అయితే ఆర్థిక లేమితోనే నాన్చుడు ధోరణితో మన పాలకులున్నారు.

ఉప్పల వెంకటేష్, ఐడీటీసీ,
ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్

సాగునీటిపై ద్యాసేది



పాలకులకు పాలమూరు రంగారెడ్డిపై ద్యాస లేకుండా పోయింది. ముఖ్యంగా సాగునీటి రంగంపై అపూర్వ అనభవం కల్గిన సిఎం కేసీఆర్‌కు నదీ జలాల పంపిణీపై ఎందుకు ద్యాస పెట్టడం లేదు. పక్క సిఎం జగన్‌ను ఎందుకు ఒప్పియలేక పోతున్నారు. పాలమూరు రంగారెడ్డిపై ద్యాసలేని సిఎం కేసీఆర్ దేశ రాజకీయాల గురించి మాట్లాడుతున్నారు. నీళ్ల నిధులు నియామకాల పై ద్యాస పెట్టాలి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొదలు పెట్టిన సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం లేదు.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఐక్యత పౌండేషన్ చైర్మన్

టీఆర్ఎస్ నాయకత్వ లేమి కనిపిస్తోంది



ముఖ్యంగా నీళ్ల,నిధులు,నియామకాల కోసమే తెలంగాణ సాధించుకున్నాం. దక్షిణ తెలంగాణ వరప్ర ధాయనిగా చెప్పుకున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను ఎనిమిదేండ్లు కావస్తున్నా.. ఇంకాపూర్తి చేయలేదు. సాంకేతిక,కోర్టు వివాదాల్లో చిక్కుకున్నది. ఇది మూమ్మాటికీ తెలంగాణ ప్రభుత్వ వైఫల్యమే. పాలమూరు రంగారెడ్డి కంటే 9 నెలల వెనుక మొదలు పెట్టిన కాళేశ్వరం పూర్తి చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై వివక్ష కొనసాగుతోంది. రిజర్వాయర్లు నిర్మిస్తు.. పెద్ద కాల్వలను పూర్తి చేసి సాగు నీరు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సాగు నీటి కోసం కోర్టు నుంచి అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేనిచో పాలమూరు బిడ్డల ఆగ్రహానికి గురికాక తప్పదు.

అభిలాష్‌రావు, పీసీసీ జనరల్ సెక్రటరీ



నదీ జలాల వాటా తేల్చాలి..



సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం తాగునీటి సరఫరా అనమతులు ఇవ్వడం సంతోషం. అయితే 120 టీఎంసీల అతి పెద్ద ప్రాజెక్టు ద్వారా సాగునీరు వస్తుందని అందరూ ఊహించారు. సుప్రీం కోర్టు తీర్పుతో ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం తాగునీటి విషయంలో నదీ జలాల పంపిణీ జరిగేలా చూడాలి.

వర్ధం పర్వతాలు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

అభివృద్ధి పనులు వేగంగా జరగాలి : మంత్రి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్నగర్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మహబూబ్ నగర్ పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద జరుగుతున్న శిల్పారామం, నెక్లెస్ రోడ్, సస్పెన్షన్ బ్రిడ్జ్, ఐలాండ్ పనులను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా నాణ్యతగా పూర్తిచేయాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించిన మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ కే నర్సింహులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

' నైపుణ్యతను వెలికితీయడం కోసమే పోటీలు '



నవతెలంగాణ - మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలలోని నైపుణ్యతను వెలికితీయడం కోసమే కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం సమన్వయకర్త అనిరుద్ రెడ్డి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారని మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తెలిపారు. శనివారం మండలంలోని వాడియాలు గ్రామానికి చెందిన మహిళలకు నిర్వహించిన సెల్ఫీ విత్ రంగోలి కాంటెస్ట్‌లో గెలుపొందిన విజేతలకు భారతమ్మకు మొదటి బహుమతి , సిల్వర్ రెండో బహుమతి శ్రీదేవి ,సిల్వర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లయ్య, యువజన నాయకులు బసవరాజ్, రమేష్, బీరప్ప, ఆనంద్, కృష్ణయ్య ,రవి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాలమూరుకు సాగునీరు ఓ కల

- కోర్టును ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీడు భూములకు నిరంధించి సస్యశ్యామలం చేసే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లో సాగునీరు తీసుకు రావడం ఓ కలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం సుప్రీంకోర్టులో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై జరిగిన చర్చలు రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదించిన న్యాయవాది త్రాగునీరు కోసమే ఈ ప్రాజెక్టు ప్రారంభించామని 10 సార్లు వాదించారని గుర్తు చేశారు. కేంద్ర జల వనరుల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును కేవలం తాగునీరు కోసమే చేపట్టినట్లు దరఖాస్తు చేసుకొని పైకి మాత్రం సాగునీరు అంటూ ప్రజలకు అబద్ధాలు చెబుతుందన్నారు. జూరాల దగ్గర కాంగ్రెస్ పార్టీ 12 వేల ఎకరాలకు సాగునీరు అందించడం కోసం రూపొందించిన డీపీఆర్ ను పక్కనబెట్టి కాంట్రాక్టర్లతో కమిషన్ల కోసం ఈ ప్రభుత్వం మార్చిందని వారు ఆరోపించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా చేపట్టిన ఈ ప్రాజెక్టు నత్తనడకన సాగుతుందన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి మూడేళ్లలో పూర్తిచేసిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును వేగంగా ఎందుకు పనులు జరపడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం కోర్టులో వాదించిన దాని ప్రకారం 1200 గ్రామపంచాయతీలకు నేటికీ మిషన్ భగీరథ నీళ్ల అందడం లేదని వారు అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే నారాయణపేట కొడంగల్ మహబూబ్‌నగర్ జడ్చర్ల, షాద్‌నగర్ నియోజకవర్గం వర్గాల్లో చుక్కనీరు లేదని ఈ ప్రాజెక్టు అందుకే అంటూ అంచనాల్లో కోట్లు మారుస్తూ కమిషన్లు తీసుకొని కాలం గడుపుతున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ఈ జిల్లా ప్రజలు యువకులు చదువుకున్న వాళ్ళు ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని గ్రహించాలని కోరారు. ఈ సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ బెనహర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- మిడ్జిల్

మండలంలోని మసిగుండ్ల పల్లి గ్రామానికి చెందిన గొరిట బాలయ్య (68) అనే వ్యక్తి శనివారం అనారోగ్యంతో మరణించారు. టీఆర్ఎస్ కార్యకర్తల ద్వారా సమాచారం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారి మృతికి సంతాపం తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు.బిఆర్ఎస్ పార్టీ మిడ్జిల్ మండల అధ్యక్షులు బేవిని పాండు,జడ్చర్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి,టీఆర్ఎస్ మండలనాయకులు బాలు, అంత్యక్రియలకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందెల సుమతమ్మ గోపాల్ రెడ్డి, డైరెక్టర్ బాకారం వీరారెడ్డి, మాజీ సర్పంచ్ దుబ్బ చెన్నయ్య నాయకులు మండల జగన్ గౌడ్, దుబ్బవెంకటయ్య,జంగయ్య, ఉమేష్,ఏర్పని శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

చర్చి భూములను కాపాడాలి

- జోసఫ్ పాస్టర్‌కు రక్షణ కల్పించాలి
- దళిత ప్రజా సంఘాలు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉన్న ఐఎంబి చర్చి పాస్టర్ పై దాడి చేసిన వారిని వెంటనే కేసు నమోదు చేయాలని పాస్టర్ కు రక్షణ కల్పించాలని చర్చి భూములు కాపాడాలని దళిత ప్రజా సంఘాల జిల్లా అధ్యక్షులు కొమ్ము మోహన్, ఏ వెంకటయ్య ,రాములు, స్వామి తదితరులు డిమాండ్ చేశారు జిల్లా కేంద్రంలో ఉన్న ఐఎంబి చర్చి కొంతమంది స్వార్థం కోసం భూమి పై కన్నేసి ఎంబీ చర్చిని కమిటీని సృష్టించి కోర్టులో ఆ కమిటీని రద్దు చేశారని తెలిపారు. ఐఎంబీ చర్చి పేరు మీద కోర్టులో స్టే ఉన్న కొంతమంది స్వార్థపరులు చర్చిలో ప్రార్థన చేసుకోకుండా అలజడి సృష్టించి దాడి చేసి భయాందోళన గురి చేస్తున్నారని ఇలాంటివి సరైనది కాదన్నారు. ఏదైనా చర్చిలో సమస్య వస్తే కోర్టు ద్వారా తీర్పు నిలబడిన వెంటనే నిరూపణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పురాతనంగా ప్రభుత్వం పోలీసు యంత్రాంగం చట్టపరంగా చర్యలు తీసుకొని ఐఎంబి చర్చికి పాస్టర్లకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ వెంకటయ్య, తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మాల మాహనాడు యువసేన నవీన్, రాములు, కృష్ణయ్య, చంద్రయ్య, చిన్నయ్య, రామయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి :బీజేపీ



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రజల సంక్షేమాన్ని విస్మరించి పేద ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి, జడ్చర్ల నియోజకవర్గం నాయకురాలు బాలా త్రిపుర సుందరి రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో శక్తికెంద్ర స్థాయి కార్నర్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల అప్పుడు మోస పూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చినంక ప్రజల సమస్యలను గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఏ ఒక్క గ్రామాల్లో కూడా పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు దరిచేరకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు.ప్రతి కార్యకర్త కేంద్ర పథకాలను ప్రజల్లోకి. తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేవైఎం మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్, బీజేపీ జిల్లా మహిళా మోర్చా ప్రధన కార్యదర్శి సాహితీ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, మహబూబ్ నగర్ నగర అధ్యక్షులు నారాయణ, మండల అధ్యక్షులు కావాలినరేందర్, నవాబ్‌పేట మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బూత్ అధ్యక్షులు శేఖర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...

నవ తెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలోని బోడగుట్ట తాండకు చెందిన అంగోత్ పిటామ్మ(76) అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన బీఆర్‌పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. అనంతరం రూ. 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించిన యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సేవ్యనాయక్, మోహన్ దాస్, లక్ష్మణ్ నాయక్, కిస్యా నాయక్, ప్రవీణ్, బాలు, రాం సింగ్, రవి, మతుర్య, సోంలా, దేవ్ సింగ్, రమణ, తాండవాసులు, తదితరులు పాల్గొన్నారు.

బండరాయి మీద పడి డ్రైవర్ మృతి

నవ తెలంగాణ మిడ్జిల్

బండరాయి మీద పడి హిటాచి డ్రైవర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో చేదుగట్టు గ్రామపంచాయతీ పరిధిలోని సమీపంలో ఉన్న ఏఎస్ ఆర్ క్రషర్ క్వారీలో జరిగిన ప్రమాదంలో పోతుల బాలరాజు మృతి చెందాడు. మృతుడు హిటాచి ఆపరేటర్ పనిచేస్తున్న క్రమంలో పైన ఉన్న రాయిని తీయబోయి దాని అడుగున ఉన్న మరొక కింది రాయిని తీయడం వల్ల పైనున్న రాయి ప్రమాదవశాత్తు తను నడుపుతున్న హిటాచి యొక్క క్యాబిన్ పైన పడటంతో హిటాచి ఆపరేటర్ కి బలమైన గాయాలు కావడంతో అక్కడే ఉన్న తోటి సహాయకులు వైద్య చికిత్స నిమిత్తం వెంటనే మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు మరణించారు. మృతుడి భార్య పోతుల రాజమణి ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా సంబంధిత క్రషర్ యొక్క యజమాని అన్నపురెడ్డి జైపాల్ రెడ్డి తగు జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి మృతుడికి మరణానికి గల కారణమైనదని ఫిర్యాదు మేరకు ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 304 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రాణాలు తీసిన 'నిర్లక్ష్యం '



- నంచర్ల గురుకుల పాఠశాలలో చాలా మంది విద్యార్థులకు దగ్గు జ్వరంతో ఇబ్బందులు
- ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మృతి



నవతెలంగాణ- మహమ్మదాబాద్

విద్యార్థులు తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని సిబ్బంది. ప్రతి ఆదివారం పై తరగతి విద్యార్థులు తెల్లవారుజామున ఉదయం 4 గంటలకు లేచి వంట వారితో కలిసి చపాతి, పూరీలు చెయ్యాలి, ఇదేమిటని విద్యార్థులు ఎవరైనా ప్రశ్నిస్తే విద్యార్థులకు ఇబ్బందులు తప్పవు నంచర్ల సాంఘిక సమక్షమ గురుకుల పాఠశాలలో విద్యార్థుల పరిస్థితి. పాఠశాలలో జరుగుతున్న విషయాలను విద్యార్థులు ఎవరైనా తల్లిదండ్రులకు, బంధువులకు చెపితే వారి ఇబ్బందులకు గురి చేశారని విశ్వేషణీయ సమాచారం, విషయాన్ని కొందరు విద్యార్థులు మీడియా ప్రతినిధులు దృష్టికి కూడా తీసుకువచ్చారు, దీనిపై గతంలో అక్కడకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై ప్రిన్సిపాల్ చిందులు తొక్కారు... గురుకుల పాఠశాలలో జరుగుతున్న విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో బయటకు రానివ్వరు. ఇలా చేయడం వల్లే ఈ పాఠశాలలో విద్యార్థి నిండు ప్రాణాలను బలి తీసుకుంది. మూడు రోజుల పాటు జలుబు, దగ్గు, పూలతో బాధపడిన అక్కడ నర్సుకి మాత్రమే మందులు ఇచ్చారు తప్ప ఆసుపత్రికి తీసుకెళ్లలేదు, సరైన సమయం లో విద్యార్థికి చికిత్స అందించిన ఉంటే విద్యార్థులు ప్రాణాలు దక్కేయని అని పలువురు అంటున్నారు. గురుకుల పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం విద్యార్థులు పాలిట శాపంగా మారుతుంది. పాఠశాలలోని సుమారు 18 మంది జ్వరం, ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న అక్కడికి ప్రిన్సిపాల్, అధ్యాపకులు మాత్రం పట్టించుకోకుండా నర్స్ తో మందులు ఇస్తున్నారు. ఊరుకొండ మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామానికి చెందిన లావణ్య అనే విద్యార్థి గురువారం రాత్రి హైదరాబాద్ లోని,నీలోఫర్ ఆసుపత్రిలో మృతి చెందింది. శుక్రవారం పాఠశాలను జిల్లా అధికారి దేవసేన పాఠశాల సందర్శించారు వివరాలను అడిగి తెలుసుకున్నారు. శనివారం పాఠశాలను మండల కాంగ్రెస్ మాజీ సర్పంచ్ కెఎం నారాయణ, నాయకులు వెంకటేష్, జాగృతి యువజన సంఘం సభ్యులు సందర్శించారు విషయమై గురుకుల పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్" ఉమా" ను నవతెలంగాణ ఫోన్ ద్వారా వివరణ ..కోరగా గురుకుల పాఠశాలలో నలుగురు జ్వరంతో జలుబుతో బాధపడుతున్నారు వారి ఇక్కడ అన్ని విధాల చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

- విద్యార్థులను చేపాతీలు చేపిస్తున్న విషయం వివరణ కోరగా... అవును గత కొన్ని రోజుల నుంచి చెపాతీలు చేపిస్తున్న విషయం వాస్తవం వంట వారితోపాటు,విద్యార్థులు కూడా చపాతీలు చేస్తున్నారు. విద్యార్థులు ప్రభుత్వం నుంచి చపాతీలు చేపియాలని ఏమన్నా ఆదేశాలు ఉన్నాయా అంటే అలాంటివి ఏమీ లేవని నవతెలంగాణ ప్రతినిధికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు.

పక్షి వాలని చెట్టు

- 2022 వరకు ఊరూరా వేగంగా విస్తరణ
- మనుషులకు ప్రాణాంతకం కొనో కార్పస్
- తొలగించాలంటూ వైద్య నిపుణుల హెచ్చరిక

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు అని పెద్దలు చెప్పారు. అందుకే ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక యుద్ధంలో చేపడుతున్నాయి. పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. అయితే అన్ని రకాల చెట్లు మనకు మంచి చేస్తాయంటే పొరపాటే.మానవ వాళితో పాటు పర్యావరణానికి కూడా నష్టం చేస్తాయి.అలాంటి మొక్కలలో ఒకటి ఫోర్నో కార్పస్ మొక్క తెలంగాణ ప్రభుత్వం 2022 ఏడాది వరకు హరితహారంలో భాగంగా గ్రీన్ ఫండ్ నుంచి కొనుగోలు చేసి నాటారు. ఈ మొక్క నుంచి ఎక్కువమని నిపుణులు అన్నారు.

చెట్లు అంటే పక్షులకు ఇష్టం : గ్రామాలు పట్టణాలు పచ్చని చెట్లు ఉంటే ఆరోగ్యంతో పాటు అందంగా కనబడతాయి. ఉదయం, సాయంకాలం వేళ పక్షులు కిలకిల రాగాలు మనసుకు ఎంతో హాయి ఇస్తాయి.వర్షాలు విస్తారంగా కురవడానికి చెట్లు





ఉపయోగం ఎంతో ఉంది. అందుకే ప్రభుత్వాలు ఈ మధ్యకాలంలో మొక్కలు పెంచి సంరక్షించే బాధ్యతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి.మహబూబ్ నగర్ జిల్లాలో కోనో కార్పస్ చెట్లు రహదారుల కు ఇరువైపులా పచ్చగా కనబడుతున్నాయి. ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం తక్కువ సమయంలో వేపుగా పెరిగే కొనొ కార్పస్ మొక్కలు ఎంచుకొని మరింత ఖర్చుపెట్టి 2022 వరకు విరివిరిగా నాటినారు. అవే ఇప్పుడు మనుషుల ప్రాణాలకు ప్రమాదం తెస్తున్నాయి అంటూ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కోనో కార్పస్ మొక్క ఎక్కడిది : ఈ చెట్టుకు దుబాయ్ అని పేరు కూడా ఉంది.ఇవి ఎక్కువగా అమెరికా ఖండంలోని తీరా ప్రాంతాలు పెరుగుతాయి. ఈ మొక్కకు వేగంగా పెరిగే లక్షణం ఉంది. అలాగే పచ్చగా అందంగా శంకు ఆకారంలో కనిపిస్తుంది. అరబ్ దేశాలలో ఇండ్లపై దుమ్ము పడకుండా ఈ మొక్కలు పెంచుతారు. వేగంగా అందంగా పెరిగే ఈ మొక్కను నర్సరీలు నిర్వాహకులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భారత దేశానికి దిగుమతి చేశారు. తెలంగాణ ప్రభుత్వం పచ్చదనం ఉద్దేశంతో నాటిన నేడు అది మనుషుల ఆరోగ్యాలపై ప్రభావం చూపుతోందని విమర్శలు వస్తున్నాయి. కోనో కార్పస్ మొక్కలు డ్రైనేజీ, భూగర్భ జలాలు బోరుబావులకు ,నాశనం చేస్తాయి. వీటివల్ల ఏర్పడే పుప్పడి వల్ల ప్రజలకు ఎలర్జీ వస్తుంది. అతి తక్కువ సమయంలో తొందరగ అతి వేగంగా పెరుగుదలకు ,సుందరీ కరణ కోసం వాడుతున్నారు. కానీ ఈ మొక్కల వల్ల కలిగే నష్టాలను ఎవరు గమనించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

వైద్యనిపుణుల ఆందోళనలు: ఈచెట్లు విష పూరితమైనవిగా భావిస్తున్నారు, మొక్కలతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ,వాటి యొక్క ఆకులను వాసన చూసిన వాటిని తాగిన,చాలా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, సాధ్యమైనంత వరకు దూరంగా ఉండ టమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం పై వచ్చిన విమర్శలు గమనించి 2022 ఏడాది చివరి నుండి హరితహారం లో ఈ మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వకుండా దూరం పెడుతూ వస్తున్నాయి. కానీ ఇప్పటికే వేపుగా పెరిగిన ఈ మొక్క లను కూడా తొలగించాలంటూ వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనో కార్పస్ మొక్కలను తొలగించి వీటికి బదులుగా, వేప,వేరే మొక్కలను నాటాలని ప్రజలు ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా మహాశివరాత్రి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్ష భక్తులకు పండ్ల పంపిణీ చేశారు. శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక రైల్వే స్టేషన్ దగ్గరలో గల శివాలయంలో వాసవి క్లబ్ వనితా క్లబ్ వాలంటీర్స్ పాల్గొన్నారు. అదేవిధంగా వాసవి క్లబ్ వారిచే పండ్లు స్వీకరించి వారి ఉపవాస దీక్ష విరమించినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విట్యాల రామేశ్వర్ పాల్గొని ప్రతి సంవత్సరం ఈ దేవాలయంలో గత 10 సంవత్సరముల నుంచి పండ్ల వితరణ కార్యక్రమం వాసవి క్లబ్ మహబూబ్నగర్ వారిచే నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు, ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాసరావు ఈ మహాశివరాత్రి గురించి ఈ పర్వదిన విశిష్టత గురించి తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు వలకొండ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వినోద్ ,కోశాధికారి ఉబ్బరామచంద్రయ్య , వనితా క్లబ్ అధ్యక్షురాలు వలకొండ శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి ఎగిరే రాధిక, కోశాధికారి గుబ్బ లావణ్య, మరియు వాసవి క్లబ్ సభ్యులు సుంకు రాము ,గుండ్ల ప్రవీణ్, పొన్నూరు రమణ ,శంభు లక్ష్మీనారాయణ, వనితా క్లబ్ సభ్యులు గుద్దేటి సునీత, సుంకు కవిత ,నూకల సుప్రియ, మరియు వాసవి క్లబ్ మరియు వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

మిడ్జిల్ : మండల కేంద్రంతోపాటు వేముల, వాడియాల ,మున్ననూర్, దోనూర్, కంచనపల్లి, వెల్గొమ్ముల, తదితర గ్రామాలల్లో శివరాత్రి పండుగ పురస్కరించుకొని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాసాలతో మొక్కులు తీర్చుకున్నారు. కార్య కమంలో ఆయా గ్రామాల భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

కొత్తకోట : జోగులాంబ గద్వాల జిల్లా లోని జోగులాంబ అమ్మవారి దర్శనానికి వెళ్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో పాటు నాయకులు ఘన స్వాగతం పలికారు. కొత్తకోట మున్సిపాలిటీ లోని మదర్ థెరిస్సా జంక్షన్ దగ్గర కలిసి స్వాగతం పలికారు. ముందుగా పులబొకేతో మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, ఎంపీపీ గుంత మౌనిక, సింగిల్ విండో చైర్మన్ కొట్టం వంశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలనారాయన, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, నాయకులు మిషేక్, సుభాష్, అయ్యన్న, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సేవాలాల్ మహారాజ్ జయంతి

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలకు వనపర్తి జిల్లాలోని గిరిజనులు పాల్గొనాలని కోరారు. కొత్తకోట రోడ్డు లోని గిరిజన భవన్ లో ఉదయం 10:30 గంటలకు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించనున్నామని తెలిపారు. గిరిజనులంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎన్నాండ్లీ ఎదురుచూపులు

- 2018 నుంచి అదే పరిస్థితి
- 65 ఏళ్లు నిండినా మంజూరు కాని కొత్త పింఛన్
- మూడున్నరేళ్లుగా నెరవేరని 58 ఏళ్ల వారికి ఆసరా

నవతెలంగాణ - వనపర్తి /ధరూర్

రెండు జిల్లాల్లో 10,203 మరణాలు.. గడిచిన మూడున్నరేళ్లుగా కొత్త ఆసరా పింఛన్లు మంజూరు కాకపోగా, మరణించిన వారి వృద్ధాప్య పింఛన్ వారి భర్త లేదా భార్యకు బదిలీ కావడం లేదు. అసలే తోడును కోల్పోయిన సదరు వృద్ధులు వచ్చే కనీస స్వాంతన అయిన పింఛన్ కూడా కట్ కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. 2018 నుంచి ఇప్పటివరకు జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో 10,203 మంది పింఛన్‌దారులు మరణించారు. అందులో 90 శాతం పింఛన్‌దారులు వృద్ధులే ఉంటారనే అంచనా ఉంది. మిగతా 10 శాతంలో వితంతువులు, వికలాంగులు, ఇతర ఆసరా పింఛన్ లబ్దిదారులు ఉంటారు. ఈ 90 శాతం పింఛన్‌దారుల్లో కనీసం 50 శాతానికిపైగా వారి భార్య లేదా భర్త జీవించి ఉన్నప్పటికీ వారికి కట్ అయిన పింఛన్ బదిలీ కావడం లేదు.



వనపర్తి జిల్లాలో 2018 నుంచి ఇప్పటివరకు 6,945 మంది పింఛన్‌దారులు మరణించారు. వారు మరణించిన తర్వాత నెల నుంచి ఆటోమేటిక్‌గా పింఛన్ కట్ అయ్యింది. అందులో వారి భార్య లేదా భర్త జీవించి ఉంటే వారికి పింఛన్ బదిలీ కావడం లేదు.

జోగుళాంబ గద్వాల జిల్లాలో 2018 నుంచి ఇప్పటివరకు 10,464 పింఛన్లను తొలగించారు. అందులో చనిపోయిన వారు, అనర్హులు, శాశ్వతంగా వలస పోయిన వారు ఉండగా.. కేవలం మరణాల ద్వారా రద్దు అయిన పింఛన్లు సంఖ్య 3,258గా ఉంది. వీరిలో కూడా వృద్ధుల శాతమే అత్యధికంగా ఉంది. ఈ జిల్లాలో కూడా పింఛన్ బదిలీలు కావడం లేదు. మిగతా ఆసరా పింఛన్ల మంజూరు ఎలా ఉన్నప్పటికీ చనిపోయిన వృద్ధుల పింఛన్లు వారి భర్త/భార్య జీవించి ఉంటే వారికి వర్తింపజేయాలని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అమలు కాని సీఎం హామీ

2018 నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్ల మంజూరుకు బ్రేకు వేసింది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, బీడీ, చేనేత, కల్లుగీత కార్మికులకు కొత్త పింఛన్ల మంజూరు మూడున్నరేళ్లుగా కావడం లేదు. 2018 ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ 58 ఏళ్ల నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ మంజూరు చేస్తామనే హామీ ఇచ్చింది. దాని ప్రకారం ఇప్పటివరకు అర్హత సాధించిన వారి సంఖ్య వేలల్లో ఉంది. వనపర్తి జిల్లాల్లో 58 ఏళ్ల వయసు ఉన్న వారి సంఖ్య 28,225గా ఉండగా, జోగుళాంబ గద్వాల జిల్లాలో 10,907 మంది ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు అందక చాలామంది అర్హులైన అభాగ్యులు అవస్థలు పడుతున్నారు. ఆసరా పథకం ప్రారంభించక ముందు ఇద్దరు వృద్ధులకు ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్లు ఇచ్చేది. ఆసరా పథకం అమలు తర్వాత టీఆర్ఎస్ మొదటి ప్రభుత్వం పింఛన్‌ను రెట్టింపు చేయడంతో ఇద్దరు వృద్ధుల్లో ఒక్కరికే పథకం వర్తింపజేశారు. రెండోసారి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మరోసారి పింఛన్ సొమ్మును రెట్టింపు చేశారు. అయితే పింఛన్ పొందుతున్న వారు మరణిస్తే ఉన్న భర్త లేదా భార్యకు పింఛన్ బదిలీ కావాల్సి ఉండగా, కావడం లేదు.

మొత్తంగా రెండు జిల్లాల్లో 58 ఏళ్ల నిండిన వారు 39,132 మంది ఉన్నారు. గత సంవత్సరం కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ కూడా ఇప్పటివరకు అమలు కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం పింఛన్ బదిలీతోపాటు కొత్త పింఛన్లను మంజూరు చేయాలని అర్హులు డిమాండ్ చేస్తున్నారు.

నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నా

నా భర్త నారాయణరెడ్డి నాలుగేళ్ల క్రితం చని పోయాడు. ఆయన చనిపోయిన తర్వాత పింఛ న్ తొలగి ంచారు. నాకు ఇప్పించాలని నాలు గేళ్లుగా కనిపించిన అధికారులందరినీ అడుగుతున్నా పట్టించుకోవడం లేదు.

– పోతుల రత్నమ్మ, ఉండవల్లి, గద్వాల జిల్లా

పింఛన్ రావడం లేదు

నా భర్త బాలయ్య నాలుగేళ్ల క్రితమే చనిపోయాడు. ఆయన చనిపోయిన తర్వాత వృద్ధాప్య లేదా వితంతువు పింఛన్ ఇస్తాన న్నారు. కానీ ఇవ్వడం లేదు.

– నాగరాల బుచ్చమ్మ, కొత్తకోట, వనపర్తి జిల్లా

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ- ఆత్మకూర్

గ్రామపంచాయతీ కార్మికులకు డిసెంబర్, జనవరి పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఫ్ టి యు) ఆధ్వర్యంలో ఇవ్వాలని నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారికి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలతో పాటు శానిటేషన్ వస్తువులు ఇవ్వాలన్నారు. ఎనిమిది గంటల పని దినాలను ఆదివారం సెలవు ,పీఎఫ్ మరియు ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్ తో పాటు మండల అధ్యక్షుడు గొల్ల రామచంద్రి, కార్యదర్శి శ్రీనువాస్ గౌడ్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ బ్యాంకర్ల తప్పిదం...

- ఖాతాదారుని అకౌంట్లో 25 లక్షలు
- తిరిగి ఇచ్చేసిన ఖాతాదారుడు



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని గ్రామీణ వికాస బ్యాంక్ అధికారుల తప్పిదంతో పెబ్బేరుకు చెందిన ఖాతాదారుడు నాగరాజు అకౌంట్లో 25 లక్షల రూపాయలు వేశారు. ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఖాతాదారుడు బ్యాంక్ అకౌంట్ ను చెక్ చేసుకోగా బ్యాంకు నుంచి తమ అకౌంట్లో 25 లక్షలు జమ అయినట్లు గుర్తించి తిరిగి మళ్లీ బ్యాంకు అధికారులకు డబ్బులు ఇచ్చేశారు. బ్యాంక్ అధికారులు గుర్తించకపోయినప్పటికీ బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి డబ్బులు వారికి తిరిగి ఇవ్వడంతో ఖాతాదారుడు నాగరాజును బ్యాంక్ అధికారులు అభినందించారు, ఖాతాదారుడు నాగరాజు స్నేహితులు, సంత గుత్తేదారులు శనివారం విషయం తెలుసుకొని సన్మానం చేశారు. నిజాయితీ చాటుకున్నాడని అభినందించారు.

గ్రామాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో శుక్రవారం రాత్రి ఆయా గ్రామాల కూడలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు.మండల పరిధిలోని ఆరె పల్లి గ్రామంలో మక్తల్ బీఆర్ఎస్ అధినేత బీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. వివిధ సంక్షేమ పథకాలు అందజేసి దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన మహనీయులు మన కేసీఆర్ అని కొనియాడారు. అదేవిధంగా రేచింతల గ్రామంలో ఆర్టీసీ చౌరస్తానందు కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇట్టి కార్యక్రమాలలో సర్పంచు సరోజ రాఘవేందర్ , లక్ష్మణరావు, కుమ్మరివెంకటన్న, ఎంపీటీసీ అలివేలు బీసన్న, వార్డు మెంబర్ భాస్కర్, నరసింహులు, చిన్నరాయుడు, తిరుపతయ్య కురుమన్న,బీఆర్ఎస్ నాయకులు, ఆరేపల్లిగ్రామంలో బాలయ్య, రామ చంద్రయ్య,మాజీఎంపీటిసి లక్ష్మణ్ గౌడ్,దేవరాజు,మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గువ్వల, రాములు ,సురేందర్, శ్రీను, పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-గండీడ్

మండలపరిధిలోని పగిడ్యాల గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని ఎస్సై సైదయ్య విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేశారు.అనుమానిత మూడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభించాయన్నారు. పట్టుబడిన బియ్యాన్ని మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ కి తరలించామన్నారు. తదుపరి చర్య గురించి ఎన్ఫోర్స్మెంట్ డిటికి సమాచారం అందించామని ఎస్సై సైదయ్య తెలిపారు.

ఛత్రపతి శివాజీ ఆవిష్కరణకు విరాళం



నవ తెలంగాణ- కొత్తకోట

హిందూ వాహిని శాఖ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహప్రతిష్ఠ నిధి సేకరణలో భాగంగా దేవరకద్ర ఎమ్మెల్యే అల వెంకటేశ్వర రెడ్డి తన వంతు సాయంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ప్రారంభోత్సవానికి ఖర్చులు తానే భరిస్తానని హామీ ఇచ్చారని హిందు హహిని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ కొట్టం వంశీధర్ రెడ్డి హిందు వాని కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి

నవతెలంగాణ- ఆత్మకూర్.,

ఆత్మకూరు పట్టణంలోని శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి శివాలయం నందు పట్టణం పరిసర గ్రామాల ప్రజలు ఉదయం నుంచి రాత్రి వరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శివుడికి భక్తితో ప్రార్థించారు. శివుడికి పాలతో నైవేద్యం సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఉదయం మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ ప్రజలు ఉండాలని ప్రార్థించారు.



జీవో నెంబర్ 51 ను సవరించాలి: సీఐటీయూ

నవతెలంగాణ - వనపర్తి

గ్రామపంచాయతీ కార్మికుల పట్ల శాపం గా మారిన జీవో నెంబర్ 51 ను ప్రభుత్వం మార్చాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. శనివారం దొడగుంటపల్లి గ్రామ పంచాయతీ కార్మికులతో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. పర్మినెంట్ చేయాలని కోరారు. ఇలా పలు రకాల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న పాల్వంచ నుంచి ప్రారంభమైన పాదయాత్ర పట్నం వరకు సాగుతుందని, ఫిబ్రవరి 28న హైదరాబాద్ ఇందిరా పార్కులో ధర్నా చేసి పాదయాత్ర ముగుస్తుందని తెలిపారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర సాగుతుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు వెంకటయ్య తదితరులు పాదయాత్రలో పాల్గొంటున్నారని తెలిపార్చు. కార్మికులు ప్రతిరోజు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తున్నారని, ఈ పాదయాత్ర ఫిబ్రవరి 28న ముగింపు సభ ఉంటుందని చెప్పారు. ఆ సభకు గ్రామ



పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ వర్కరు పద్ధతి పెట్టి అనేక రకాల పనులు ఒక కార్మికునితో చేయిస్తున్నారన్నారు. ఇది అన్యాయం అని, జీవో నెంబర్ 51 సవరించి ఎవరి పనులు వాళ్లకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ,పిఎఫ్, ఈఎస్ఐ తదితర కార్మిక చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ కృష్ణయ్య, లలితమ్మ, కురువమ్మ పాల్గొన్నారు.

నిధులు రావు... అప్పలు తీరవు

- గ్రామపంచాయతీలకు నిధులు లేవు..
- అప్పులు చేసి ప్రభుత్వ పనులు చేశాం
- గ్రామ పంచాయతీ బిల్లులు రావడం లేదు
- పట్టించుకొని పాలకులు





కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, గ్రామపంచాయతీ వ్యవస్థను మార్పు చెందాలని, లక్ష్యంతో ఎంతో ఆర్భాటంతో గ్రామ పంచాయతీల వ్యవస్థ మార్పు తీసుకురావాలని ప్రభుత్వాలు ఎంతో ఆర్భాటం చేశాయి. కానీ తీరా నిరాశగా మారింది గొప్పగా చాటుకున్న అధికారులు పాలకవర్గాలు తీర చూస్తే గ్రామపంచాయతీకి అప్పులకోరులో కురుకుపోయిందిగ్రామపంచాయతీల సర్పంచులు చేసిన పనికి బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

నవతెలంగాణ -పాన్‌గల్

పాన్గల్ మండలంలో 28 గ్రామపంచాయతీలకు గత పది నెలల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వచ్చే నిధులు గ్రామపంచాయతీకి రావడం లేదు గత సంవత్సరం కిందట చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రావడం లేదు. వైకుంఠధామం, గ్రామపంచాయతీ భవనం,,,, క్రీడా ప్రాంగణం తో పాటు గ్రాము లు విధిలైట్లు వేషం వివిధ అభివృద్ధి పనులు చేయడం జరిగింది ప్రతి గ్రామ పంచాయతీకి 10 నుంచి 15 లక్షల వరకు తీసిన అభివృద్ధి పనికి బిల్లు రావలసి ఉంది సంవత్సరం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీకి ప్రతి నెల రావలసిన నిధులు ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 30 లక్షలు రావలసి ఉంది పెండింగ్ డబ్బులు రాలేదు గ్రామపంచాయతీ నిధులు లేవు పనులు కోసం అభివృద్ధి పనులకు వడి తెచ్చి పెట్టాం అప్పులు తీర్చలేక నాన్న తంటాలు పడుతున్న జిల్లా కలెక్టర్ గారికి జిల్లా మంత్రులు గారికి వివిధ రూపంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అయినా కూడా అధికారులు ప్రజా ప్రతినిధులకు స్పందన లేదు ఇప్పటికైనా అధికారులు , ప్రజా ప్రతినిధులుస్పందించి గ్రామపంచాయతీ రావలసిన నిధులు ఏంటని విడుదల చేయాలని కోరారు.

మా గోడు పట్టించుకోవడం లేదు
మండల సర్పంచ్ సంఘం కార్యదర్శి వెంకట యాదవ్

మా సర్పంచుల గో డు పట్టించుకోవడంలేదు.ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామపంచాయతీ రావలసిన నిధులు రావడం లేదు.

పురపాలక విద్యుత్ పరికరాల కొనుగోలు పై ఫిర్యాదు



నవతెలంగాణ- అమరచింత

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని అమరచింత పురపాలక విద్యుత్ పరికరాలకు కొనుగోలు పై మైనార్టీ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో పురపాలక సంఘం కమిషనర్ మహమ్మద్ ఖాజా కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మైనార్టీ కమిటీ పట్టణ అధ్యక్షులు అయుబ్ ఖాన్, నాయకులు తోఫిక్ మాట్లాడుతూ. పురపాలక సంఘంలోని విద్యుత్ పరికరాలు గత 2020, 2021, 2022 గాను సంవత్సరాలలో విద్యుత్ పరికరాలను కొనుగోలు చేసిన విద్యుత్ పరికరాలు, తీగలు ,విధి దీపాలు, స్విచ్లు, బోర్డులు, ఫ్యాన్లు, టీబులు విద్యుత్ పరికరాల కు సంబంధించిన మరియు వాటర్ లైన్ల కు సంబంధించిన ప్లంబింగ్ పైపులు వాటికైనా ఖర్చులు వాటికి కొనుగోలు చేసిన రసీదులు బిల్లులు ఇవ్వాలని వారు కోరారు. పురపాలక విద్యుత్ పరికరాలు కొనుగోలు టెండర్ వేయకుండా బయట కొనుగోలు చేసి లక్షల్లో అవినీతి జరిగిందని వారు తెలిపారు. ఈ పూర్తి సమాచారాన్ని సమాచార-హక్కు చట్టం ద్వారా పూర్తి వివరాలు రాతపూర్వకంగా ఇవ్వగలరని దీనికి సంబంధించిన జిరాక్స్ కాపీల ఖర్చులను మేమే భరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు అషు కాసిం, ఖాదర్, అక్బర్, అభి సద్దాం, పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజు గౌడ్

నవ తెలంగాణ -ఆత్మకూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజు గౌడ్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కేషన్ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో ఎటు చూసినా నేటికీ ఇందిరమ్మ ఇండ్లు కనిపిస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ ఇంటి నిర్మాణాల కోసం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ లు కట్టిస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ 9 ఏండ్ల పాలనలు పూర్తైనా ఆ హామీ అమలు పరచకపోవడం మోసపూరితమే అన్నారు. రైతులకు రుణమాఫీ ఇదిగో అనీ అదిగో అని అంటూ బడ్జెట్లో నిధులు కేటాయిస్తూ కేటాయించడం తప్ప నేటికీ రైతులకు రుణమాఫీ కాలేదని, కొత్త రుణాలు తీసుకుందామంటే బ్యాంకుల్లో రైతులకు రుణాలు ఇవ్వడం లేదని ,అడుగడుగునా రైతులను దగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .కాంగ్రెస్ పార్టీ కష్టపడి ఎన్నికల లక్షల కోట్ల ఆస్తులను కూడా పెట్టిందని నేడు ఆస్తులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన ప్రియమిత్రుడు ఆదానికి అప్పనంగా కట్టబెడుతున్నారని అన్నారు.400 రూపాయలకు ఉన్న సిలిండర్ ధర నేడు 11 50 రూపాయలు చేరిందని, నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు.పెట్రోల్ డీజిల్ ధరలు రెండింతలు పెరగాయన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యవసర సరుకుల ధరలు తగ్గించడంతోపాటు పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, యువజన కాంగ్రెస్ యువజన నియోజకవర్గ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ ,మండల అధ్యక్షులు ఎంపీటీసీ ,సభ్యులు జూరాల పరమేష్ ,ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, జూరాల మధు, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన వంగూరి వెంకటయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను శనివారం పరామర్శించి కుటుంబసభ్యులకు భరోసాను కల్పించారు. కుటుంబ సభ్యులకు రూ. 10వేలు ఆర్థిక సహాయా న్ని అందజేశారు. కుటుంబ పెద్ద మరణించగా పెద్ద మనసుతో ఇంటికి వచ్చి ఆర్థిక సాయం చేసి అన్నివేళలా కుటుం బాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించినందుకు ఎంపీపీ సూర్యప్ర తాప్‌గౌడ్‌కు భార్య, కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు ఎంపీటీసీ రవికుమార్, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జీ పర్వతాలు, మాజీవార్డు సభ్యులు జి.రాములు, స్కూల్ చైర్మన్ చిరంజీవి, సుల్తాన్, హెూటల్ నారాయణ తదితరులు ఉన్నారు.

టర్కీ బాధితులకు సాయం మరవ లేనిది



నవతెలంగాణ- అచ్చంపేట

ఎంపీ రాములు, జెడ్పీటీసీ పోతుగంటి భరత్ ప్రసాద్‌లు మనిషికి మానవత్వానికి మించిన ఆస్తిలేదని, మానవీయ దృక్పథం చాటారు. టర్కీలో సంభవించిన భారీ భూకంపంలో దాదాపు 47వేల మంది ప్రాణాలు కోల్పో యారు. లక్షలాది మంది గాయపడ్డారు, నిరాశ్రయులైయ్యారు. సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పుర్కరించుకొని బాధితులకు తనవంతు సాయంగా భూకంప బాధితులకు అవసరమైన బ్లాంకెట్లు, మెడికల్ కిట్స్, మ్యాట్లు, సానిటరీ ప్యాడ్లు, ఇతర వస్తువులను టర్కీకి వారి ఎంబసీ ద్వారా అందించారు. కొన్ని లక్షల మంది మీ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. మీరు కూడా వారికి సహాయం చేస్తారని విజ్ఞప్తి చేశారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి : బీఎస్పీ



నవతెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ మండలం, గన్యాగుల గ్రామానికి చెందిన చాకలి లింగ స్వామిని 3నెలల క్రితం వనపట్ల శివారులో గుర్తుతెలియని వ్యక్తులు దారు ణంగా హతమార్చారు. 3నెలలు గడుస్తున్నా ఇంకా నిందితులను పట్టుకో వడంలో పోలీస్‌శాఖ నిర్లక్ష్యం చేస్తుందని బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ అం తటి నాగన్న, జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్ అన్నారు. ఈ సంఘట నపై ఎస్పీ వెంటనే స్పందించి, విచారణ వేగవంతం చేసి హంతకులను పట్టు కుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వర కు బీఎస్పీ తరపున పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితుడి కుటుంబ సభ్యులు, గన్యాగుల గ్రామస్తులు తదితరలు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం



నవతెలంగాణ -ధరూర్

పట్టణంలోని 23వ వార్డు కౌన్సిలర్ కబీర్దాస్ అనిత నరసింహులు ఆధ్వర్యంలో స్వామివారి దేవస్థానం వద్ద మహాశివరాత్రి పురస్కరించుకొని జోడెద్దుల బండలాగు పోటీలను డీకే అరుణమ్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు స్వామివారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా డికె.అరుణమ్మ మాట్లాడుతూ.. మహాశివరాత్రి సందర్భంగా బండ లాగు పోటీలు ఏర్పాటు చేయడం పండుగవాతావరణంలా ఉందని అన్నారు. రైతులను ప్రోత్సహించేందుకు ఎద్దుల పోటీలు ఎంతో ముఖ్యమై నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం క్రిష్టారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, గద్వాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ టపాల రామాంజనేయులు, బీజేపీ గద్వాల పట్టణ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, బీజేవైయం జిల్లా అధ్యక్షుడు మీర్జాపూర్ వెంకటేశ్వరరెడ్డి, జిల్లా మత్స్యశాఖ కన్వీనర్ లక్ష్మన్న, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జమ్మిచెడ్ ఆనంద్, గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మల్దకల్ మండల అధ్యక్షుడు అల్వాల రాజశేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి గోసాయి హరిప్రసాద్, బీజేవైఎం జిల్లా సెక్రటరీ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శనేశ్వర స్వామికి తైలాభిషేకపూజలు

నవతెలంగాణ -బిజినేపల్లి

మహా శివరాత్రి పర్వదినం, శని త్రయోదశి శనివారం పురస్కరించుకొని మండల పరిధిలోని నందివడ్డేమాన్‌లో శనేశ్వర ఆలయంలో స్వామివారికి ప్రత్యేకంగా భక్తులచే తిలతైల, అష్టోత్తర, అభిషేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ.. మహాశివరాత్రి, శని త్రయోదశి, శనివారం ఓకెరోజూ రావడం, 12 పుష్కరాలు లేదా 144 సంవత్సరాలకు ఒక మారు వస్తుందని తెలిపారు. స్వామివారికి భక్తితో పూజలు చేస్తే అత్యంత పుణ్యఫలం ఉంటుందన్నారు. అనంతరం భక్తులందరికీ దర్శనంతో పాటు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలరావు, సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయ సహాయ అర్చకులు శాంతికుమార్, ఉమ్మయ్య పాల్గొన్నారు.



కంటి వెలుగులో రావేప్ విద్యార్థులు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని చేగుంటలో శనివారం జరిగిన కంటివెలుగు కార్యక్ర మంలో కేవీకే పాలెం రావేప్ విద్యార్థులు పాల్గొని తమ వంతు సహాయాన్ని అందించారు. అక్కడ ఉన్న వైద్య సిబ్బందితో కంటివెలుగు కార్యక్రమం గురించి పూర్తివివరాలు సేకరించి తద్వారా గ్రామ ప్రజలకు ఎలా సహాయ పడుతుందో తెలుసుకుని ఆ సమాచారాన్ని ప్రజలందరికీ చెరవేసి ఈ పథకాన్ని అందరూ సద్వినియోగ పరుచుకునేలా తమ వంతుసహాయం చేస్తారని వైద్య సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు రావెప్ వి ద్యార్థులు మేధ, కావ్య, శ్రీ శివాణి, దివ్య, అతిర తదితరులు పాల్గొన్నారు.



వారి విధులు.. పులిమీద స్వారీ

- డ్యూటీలోకి వెళ్లారంటే వారం రోజులపాటు అడవిలోనే..
- ఆందోళనలో కుటుంబాలు..!
- పట్టించుకోని ప్రభుత్వం





నవ తెలంగాణ -కందనులు

వాచర్ల ఉద్యోగం పులిపై స్వారీ లాంటిది. ఒకసారి డ్యూటీలోకి వెళ్లారంటే వారం రోజులపాటు అడవిలోనే ఉంటూ మద్దిమడుగు, పెంట్రాల చైన్‌బేస్ క్యాంపుతో పాటు కృష్ణా తీరాన్ని గస్తికాయాలి. ఈ వాచర్లు దట్టమైన అడవిలో ఉంటూ అటవీని సంరక్షించడంలో నిమగ్నమై ఉంటారు. వీరిని ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాల్లోకి తీసుకుంది. వీరిలో చాలామంది అటవీ ప్రాంతంలో ఉండే గిరిజనులు, షెడ్యూల్ తెగలవారే ఎక్కువగా ఉంటారు. వీరు అడవిలో జంతువులతో సహవాసం చేస్తూ జీవిస్తూ ఉంటారు. ఒకసారి అడవిలోకి వెళితే వారం రోజులపాటుతిరిగి ఇంటికి రారు. కత్తిమీద సాములా నిర్వహిస్తున్న వీరి ఉద్యోగానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందకపోవడంతో చనిపోయిన వారి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి.

నల్లమల సంరక్షణలో కీలకంగా పనిచేస్తున్న వాచర్లను ఫారెస్ట్ శాఖ పట్టించుకోవడం లేదు. కుటుంబాలను వదిలిపెట్టి నిత్యం వన్యప్రాణులు, స్మగ్లర్లు, కార్చిచ్చులతో సవాహం చేసే వాళ్లకు ఎలాంటి భద్రత కల్పించడం లేదు. చిట్టడివిలో తిండి తిప్పలు లేకుండా రోజుల తరబడి గరిపే వారికి కనీస జీత భత్యాలు కూడా ఇవ్వడంలేదు. జంతువుల దాడిలోనూ ఇతర ప్రమాదాల్లోనూ చనిపోతే కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా, బీమా లాంటి సౌకర్యాలు అందించడం లేదు. ఇప్పటివరకు అప్పర్ ఫ్లాట్ ఏరియాలో 15మందికి పైగా చనిపోయినట్లు అటవీ శాఖలెక్కలు చెబుతుంది. అంతేకాదు పోడుభూముల పంచాయితీలో వీళ్లే బలవుతున్నారు. ఫారెస్ట్‌అధికారులు ఆదేశాల మేరకు పోడు సాగును అడ్డుకోవాల్సి రావడంతో స్థానిక రైతులతో శత్రుత్వం పెరుగుతుంది. నల్లమల అటవీ ప్రాంతంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో 2,611 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. దీన్ని మూడు బ్లాకులుగా విభజించారు. వీటిలో అచ్చంపేట, అమ్రాబాద్, మున్ననూరు, దోమలపెంట, లింగాల, మద్దిమడుగు, కొల్లాపూర్‌రేంజ్‌లో 276బేస్ క్యాంపులుగా విభజించారు. గతంలో నాలుగైదుకు ఉన్న పెద్దపులులు 2022న చివరి నాటికి 26కు చేరాయి. చిరుతపులులు, వెలుగుబంట్లు, మనుబోతులు, తోడేళ్లు, నక్కలు లాంటి వన్యప్రాణులు వందల్లో ఉండగా.. జింకలు, నెమళ్లు, అడవి పందులు ఇతర జంతువులు పక్షులు లక్షల్లో ఉన్నాయి. నల్లమలతోపాటు 130కిలో మీటర్ల మేరకుపైగా పారుతున్న కృష్ణానది ఆధారంగా చేసుకొని ఇవి జీవనం సాగిస్తున్నాయి.

ఐటీఆర్ పరిధిలెక్క ప్రకారం 300వరకు ఫారెస్ట్ వాచర్లు ఉండాలి. కానీ ప్రస్తుతం వందలోపే ఉన్నారు. దీంతో వీరిపైనే అదనపు భారం పడుతుంది. సరిపడా బీట్ ఆఫీసర్లు లేకపోవడం వీరిపైనే ఒత్తిడి పెరుగుతుంది. ఫారెస్ట్ శాఖ ఇటీవల 50మంది వరకు బీట్ ఆఫీసర్లను నియమించగా ఒత్తిడి తట్టుకోలేక దాదాపు 25 మంది మధ్యలోని ఉద్యోగాన్ని వదిలేసి వెళ్లిపోయారు. దీన్ని బట్టి నల్లమల్లలో ఉద్యోగం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. వాచర్ల ఉద్యోగం పులిపై స్వారీ లాంటిది. ఒకసారి డ్యూటీలోకి వెళ్లారు అంటే వారం రోజులపాటు అడవిలోనే ఉంటూ మద్దిమడుగు, పెంట్రాల చైన్ బేస్ క్యాంపుతో పాటు కృష్ణా తీరాన్ని గస్తికాయాలి. గున్న పెంట నుంచి మొదలయ్యే పెట్రోలింగ్ డ్యూటీ పెద్దరేవు, కసంరేవు, గీతగండి, గద్దలసిరి, ముత్యాలమ్మగడ్డ, నల్లవాగు వరకు సాగించాలి.

జీతాలు ఆలస్యం కావడం వాస్తవమే..



వాచర్లు దట్టమైన అడవిలో ఉంటూ అటవీని సంరక్షించడంలో నిమగ్నమై ఉంటారు. వీరిని ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్దతిలో ఉద్యోగాల్లోకి తీసు కుంది. ఫండ్ లేనందున నాలుగు నెలల జీతాలు ఇవ్వాల్సి ఉంటే రెండు నెలల జీతాలు ఇచ్చాం, మరణించిన కుటుంబంలో ఒకరికి భార్యకు ఉద్యోగం కల్పించాం. జీతాలు ఆలస్యం కాకుండా ప్రతిపాదన పంపాం.

-ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఈశ్వర్

వాచర్స్‌కి ప్రతి నెల జీతం ఇవ్వాలి



ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న వాచర్స్‌కి ప్రతినెల జీతం ఇవ్వాలని, వారి మౌలికసౌకర్యాలు కల్పించేవిధంగా టీఏడీఏ ఇవ్వాలని, ఖాళీపోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని చేస్తున్నాం.

-తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎం ధర్మానాయక్

అడవి మధ్యలో నిర్మించిన సాసర్లలలో జంతువులకు తాగునీటిని సప్లై చేయడం, ఆర్ఎఫ్ డీలు, మట్టి రోడ్లు నిర్మాణం, సీసీ కెమెరాలు ఏర్పాటు బాధ్యత కూడా వీరిదే. ఎప్పుడు ఎక్కడ అడవి తగలబడినా ముందు వరుసలో వీళ్ళే ఉండాలి. అడవి జంతువులతో పాటు స్మగ్లర్ల దాడులు చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. వాచర్లలో పెంటలు, తాండాలు, గుడాల్లో ఉండే చెంచులు గిరిజనులు, దళితులే ఎక్కువగా ఉన్నారు. ఒక్కొక్కరు 10, 20 ఏళ్లుగా పనిచేస్తున్నారు. కానీ ఫారెస్ట్ డిపార్మెంట్ వీరిని కాంట్రాక్ట్ కింద నియమించుకొని ఏజెన్సీల ద్వారా నెలకు 8,884 రూపాయలు జీతం మాత్రమే ఇస్తుంది.

ఇవి కూడా ఒక్కోసారి రెండు, మూడు నెలల దాకా రావు. ఈ డబ్బులతోనే బైక్ మెయింటెనెన్స్ తో పాటు కుటుంబాన్ని పోషించుకోవాలి. ఏదైనా ప్రమాదం జరిగినా అనారోగ్యంతో చనిపోయినా పట్టించుకునే దిక్కు ఉండడం లేదు. ఏజెన్సీలు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టకపోవడంతో దానికి నోచుకోవడం లేదు. వివిధ కారణాలతో ఇటీవల చనిపోయిన బయ్యన్న, బాలకృష్ణ, లక్ష్మణ్ కుటుంబాలను పట్టించుకోకపోతే ఆఫీసర్లు, సిబ్బంది చందా వేసుకొని వారికి సాయం చేశారు.

ప్రభుత్వ విద్యారంగ సంక్షేమమే ప్రధాన ఎజెండా

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య



నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ సంక్షేమమే టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన ఎజెండా అని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తలతో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. మార్చి 13న నిర్వహించనున్న ఉమ్మడిజిల్లా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పి.మాణిక్‌రెడ్డి 40సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యారంగసంక్షేమం కోసంపాటు పడుతున్న వ్యక్తి అని శాసనమండలికి ఎమ్మెల్సీగా ఎన్నికైతే మరిన్ని సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయఉద్యోగుల పాలిటశాపంగా పరిణమించిన సీపీఎస్ అమలుకు కారణమైన పీఎఫ్ఆర్డీయే చట్టాన్ని కేంద్రం రద్దు చేసే వరకు టీఎస్ యూటీఎఫ్ ఉద్యమం నిర్వహిస్తుందని, విద్యను ప్రైవేట్, కార్పొరేట్ పరంచేసేలా ఉన్న నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దుచేసి రాజ్యాంగ విలువలు ప్రతిబింబించే ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం పండిత్ పీఈటీల అప్గ్రేడేషన్ కోర్టుల్లో ఉన్న వివిధ అంశాలపై జోక్యం చేసుకుని త్వరగా పదోన్నతులు బదిలీల ప్రక్రియ పూర్తయేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా ఎం.శ్రీధర్‌శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, జిల్లా కో-శాధికారి జె.బాల్‌రాజు, జిల్లా కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్, పి.రామేశ్వరయ్య, కె.శంకర్, ఆర్.లక్ష్మణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎన్.నెహ్రూప్రసాద్, పూర్వ అధ్యక్షుడు పి.వహీద్‌ఖాన్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ బలరాం, డి శేషగిరి, ఎన్‌పీ వెంకటయ్య, డి కృష్ణయ్య, ఎ రామకృష్ణ సీనియర్ నాయకులు మల్లయ్య, ఎం లక్ష్మయ్య సత్యనారాయణరెడ్డి, పి.అబ్దుల్లాఖాన్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

నవతెలంగాణ - తిమ్మాజీపేట



మండలంలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన రైతులందరూ శనివారం మండలంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు చేరుకొని తమకు నిరంతర విద్యుత్ కావాలని గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి 9 గంటలే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఈ సంవత్సరంలో ఆరు నుంచి ఏడు గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారు. మా కు 24 గంటలు కరెంటు రావడంలేదు కనీసం మా గ్రామంలో రైతులు వరి పంట 150 ఎకరాలు మొక్కజొన్న 50 ఎకరాలలో ఆముదం, వేరుశనగ 50 ఎకరాలు సాగుచేశారు. కరెంటు కనీసం 12 గంటలు కూడా రావట్లేదని, దానివల్ల పంటలు ఎండిపోతున్నాయని రైతులు లబోదిబోమంటున్నారు. పాలకుల ప్రసంగాలకు క్షేత్రస్థాయి ఆచరణకు ఎక్కడ పొంతనం కుదరడం లేదు తమది రైతు ప్రభుత్వం మనీ రైతు సంక్షేమమే తమ ఎజెండా అని వేదికల మీద ఊకదంపుడు ఉపన్యాసా లు ఇచ్చే అధికార పార్టీ పెద్దలకు విద్యుత్ కోతలతో కరెంటు షాక్ తగులుతుంది. గతంలో విస్తరణంగా అనుగుణంగా 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా కావడం లేదు రోజుకు 9 గంటలే మాత్రమే కరెంటు సరఫరా అవుతుందని 24 గంటల విద్యుత్ సరఫరా అవుతుందని ఆశతో రైతులు పెద్ద ఎత్తున వారితోపాటు కూరగా యల పంటలు సాగు చేశారు అత్యధిక మంది రైతులు పెద్ద ఎత్తున వరి పంటను సాగుచేశారు. రోజుకు 9 గంటలు మాత్రమే సరఫరా అవుతున్న విద్యుత్ వల్ల రాత్రుళ్ళు వ్యవసాయ బోరు బావుల వద్ద పడిగాపులు కాయల్సి పరిస్థితి మళ్లీ నెలకొంది పాలకులు సంబంధిత అధికారులు స్పందించి నిరంతర విద్యుత్ అందజేయాలని, తమ పంటలను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు. విద్యుత్ అధికారి సాయినగర్ రైతులతో మాట్లాడుతూ ఇప్పటినుంచి 18 గంటల కు త్రీఫేస్ కరెంటు ఇస్తామని చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ ధర్నా లు రైతులు పాపిరెడ్డి, బైరపాగరాజు, పర్వతాలు, నాగయ్య, మల్లయ్య, చిన్న సంగయ్య, నారాయణరెడ్డి, ఇమామ్ పాషా, గోపాల్‌నాయక్, గోపాల్ తదితర రైతులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- దళిత ప్రజా సంఘాలు డిమాండ్

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని ఉన్న ఐఎంబీ చర్చి పాస్టర్‌పై దాడి చేసిన వారిని వెంటనే కేసు నమోదు చేయాలని పాస్టర్‌కు రక్షణ కల్పించాలని దళిత ప్రజాసంఘాల జిల్లా అధ్యక్షుడు కొమ్ము మోహన్, ఏ వెంకటయ్య, రాములు, స్వామి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఐఎంబీ చర్చి కొంతమంది స్వార్థంకోసం భూమిపై కన్నేసి ఎంబీ చర్చిని కమిటీని సృష్టించి కోర్టులో ఆ కమిటీని రద్దు చేశారని, ఐఎంబీ చర్చి పేరు మీద కోర్టులో స్టే ఉన్న కొంతమంది స్వార్థపరులు చర్చిలో ప్రార్థన చేసుకోకుండా అలజడి సృష్టించి దాడి చేసి భయాందోళన గురిచేస్తున్నారని ఇలాంటివి సరైంకాదన్నారు. ఏదైనా చర్చిలో సమస్య వస్తే కోర్టు ద్వారా తీర్పు నిలబడిన వెంటనే నిరూపణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పురాతనంగా ప్రభుత్వం పోలీసు యంత్రాంగం చట్టపరం గా చర్యలు తీసుకొని ఐఎంబీ చర్చికి పాస్టర్లకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మాలమానాడు యు వసేన నవీన్, రాములు, కృష్ణయ్య, చంద్రయ్య, చిన్నయ్య, రామయ్య లక్ష్మయ్య పాల్గొన్నారు.



స్వామివారికి రూ. లక్షా విలువగల వెండి కిరీటం బహూకరణ



నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో సుప్రభాతసేవ, ప్రాతః కాల పూజలు, అర్చనలు, సామూహిక అభిషేకాలు జరిగాయి. పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు. మహిళ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి రూ. లక్షా విలువగల వెండికిరీటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వనంపర్వతాలు, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, కర్నాటి నారాయణ, వనం వేణు, గుజ్జరి నర్సింహ, గుర్రం దశరథం, దాసుపత్రి శకుంతల, పులిజాల సాహితీ, చిలువేరు శ్రావణి, హైమవతి, నిర్మల, కల్యాణి, గీత, బాలకిష్టమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

తిమ్మన్నపల్లిలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు

- విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని తిమ్మనపల్లిలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని తిమ్మనపల్లి ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ట్రాక్టర్ రివర్స్ పోటీలలో ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన అనిల్ మొదటి స్థానంలో నిలిచి రూ.5వేలు నగదును గెలుచుకున్నారు. తిమ్మనపల్లి గ్రామానికి చెందిన దండు ఆంజనేయులు ద్వితీయ స్థానంలో నిలిచి రూ.2,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ రివర్స్‌గా తీయడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు కన్సోలేషన్ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు తిమ్మనపల్లి ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం శివపార్వతుల కల్యాణం



నవతెలంగాణ- కందనూలు

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి తెల్లవారుజామునుంచే భక్తులచే అభిషేకాలు ప్రారంభమై య్యాయి. మధ్యాహ్నం 11:30 శివపార్వతుల కల్యాణమహెూత్సవాన్ని ఆల య అర్చకులు వెంకటేశ్వర శర్మ, శివ వరప్రసాద్ శర్మ, కనులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయధర్మకర్త జీవీ సుబ్బారావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు రామన్‌గౌడ్, కౌన్సిలర్ పద్మమ్మ, విశ్వహిందూపరిషత్ నాగప్రసాద్, పావని, నరహరిరెడ్డి దంపతులు, సాయికృష్ణ, భజన బృందంతో పాటు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బాలబ్రహ్మేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎస్పీ



నవతెలంగాణ -ధరూర్

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా అలంపూర్ శ్రీ జోగుళాంబ అమ్మ వారిని, బాలబ్రహ్మేశ్వరస్వామి వారిని శనివారం ఎస్పీదంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించేందుకు వచ్చిన ఎమ్మెల్సీ శ్రీమతి కవితకి ఎస్పీ శ్రీమతి కె. సృజన పూల బోకే అందజేసి స్వాగతం పలికారు. మహాశివరాత్రి సంద్భంగా అలంపూర్ క్షేత్రం కు వచ్చే ప్రముఖులు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును ఎస్పీ పర్యవేక్షించారు.

పాముకాటుతో కాడెద్దు మృత్యువాత

రూ. 75 వేల నష్టం



నవతెలంగాణ -ఊట్కూర్

విషసర్పం కాటువేసి కాడెద్దు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లిలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. మండల పరిధిలోని కొత్తపల్లిగ్రామానికి చెందిన రాగిశెట్టిపెద్దరాజు ఇంటిదగ్గర దొడ్డిలో కాడెద్దును శుక్రవారం రాత్రి కట్టేశారు. శనివారం తెల్లవారుజామున రాగిశెట్టి పెద్దరాజు దొడ్డి వద్ద వచ్చిచూడగా అప్పటికే కాడేద్దు నోటినుంచి నురుగు కక్కి చనిపోయినట్లు గుర్తించారు. కాడెద్దు మృతి చెందడంతో దాదాపు రూ. 75 వేల నష్టం వాటిల్లిందని యజమాని రాగిశెట్టిపెద్దరాజు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని స్థానిక సర్పంచ్ శాంతమ్మ ఉప సర్పంచ్ అంజమ్మ తోపాటు గ్రామస్తులుఆర్ నరసింహ, బలరాం, ఆర్ భీమయ్య, కుమ్మరి గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలలో పీఈటీ ఉపాధ్యాయుల కొరత



నవ తెలంగాణ- ఊట్కూర్

ప్రభుత్వ పాఠశాలలో పీఈటీ ఉపాధ్యాయుల కొరతతో మండలంలో పాఠశాలలో కొనసాగుతున్నాయి. దీంతో పాఠశాల విద్యార్థులు ఆటల్లో రాణించడంలో వెనుకబడే పరిస్థితి లేకపోలేదని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు.పీఈటీ ఉపాధ్యాయులు కొరత(మంజూరు పోస్టులు) లేని కారణంగా పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు కోచ్‌గా మారి విద్యార్థులకు ఆటలు ఆడించే పరిస్థితి మండలంలో నెలకొన్నది. మండలంలో మొత్తం 46 ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయి. వాటిలో వాటిలో ఏడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉన్నాయి. ఉట్కూరులోని జెడ్పీహెచ్ఎస్ బాలుర బాలికల పులిమామిడి, జెడ్పీహెచ్ఎస్ చిన్నపొర్ల జెడ్పీహెచ్ఎస్ తెలుగు మీడియం పాఠశాలలో పీఈటీ ఉపాధ్యాయులు కొనసాగుతున్నారు. పెద్ద జట్రం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 309మంది విద్యార్థులు బిజ్వర్‌లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 260మంది విద్యార్థులు చిన్నపొర్లలోని జెడ్పీహెచ్ఎస్ ఉర్దూమీడి యం పాఠశాలలో 52 మంది విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. ఈ మూడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు పీఈటీ పోస్టులు మంజూరు కాలేదు. దీంతో విద్యార్థులు ఆటలు ఆడడానికి (కోచ్)పీఈటీ లేని కారణంగా వెనుక పడేపరిస్థితి నెలకొన్నదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పీఈటీ పోస్టులను మంజూరు చేసి నియమించాలని మండల ప్రజలతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

మరికల్‌లో స్వచ్ఛ(చెత్త)

- ఎక్కడ పడితే అక్కడ మురుగు..
- బస్టాండు సమీపంలో పెరుక్కుపోయిన చెత్త
- పేరుకే స్వచ్ఛ గ్రామాలు, పల్లె ప్రగతి

నవతెలంగాణ-మరికల్

మండల కేంద్రంలో స్వ(చ)చెత్త తాండవిస్తోంది. బస్టాండు చుట్టు పక్కల, పరిసర ప్రాంతాలలో చెత్త ఇక్కడ పడితే అక్కడ వేయడంతో పేరుకుపోయి స్థానికులు అవస్థలుపడుతున్నారు.స్వచ్ఛభారత్, స్వచ్ఛ గ్రామాలపై విస్తృతంగా ప్రచారంచేసే నాయకులు స్థానిక పారిశుద్ధ్య సమస్యలు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు.పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని,ఈ రోడ్డు మార్గాన జిల్లా అధికారులు ఎక్కువగా తిరుగుతుంటారు. కానీ మెయిన్ రోడ్డుకు మాత్రమే అధికారులు వస్తున్న సమయంలో శుభ్రంగా ఉంచుతారు. వ్యాపారాలు, ప్రజలు, కాలనీవాసులు చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని కోరుతున్నారు.మరికల్ మండల కేంద్రంలోని బస్టాండ్ వెనకాల పశువుల దవకానకు వెళ్లేదారిలో పందులు,చెత్త పేరుకుపోవడం తో పరిశుభ్రత లేకుండా పోయింది. గ్రామ అధికారులు పట్టించుకోవడం లేదు. బస్టాండు, మార్కెట్ సముదాయం,ఇతర కాలనీలలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ పక్కన మరియు ముందు ఉన్న ప్రాంతంలో చెత్తతో పేరుకుపోయింది. ఈ ప్రాంతంలో కిరాణం,క్లాత్ స్టోర్సు,పూల దుకాణాలు, చెప్పుల దుకాణాలతో పాటు అక్కడ నివసిస్తున్న కుటుంబాలు చెత్త చెదారం తో పాటు ఇతర వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేస్తుంటారు. అంతేకాకుండా బస్టాండ్ పరిసర షాపులు,హోటల్ వాళ్ళు సైతం పనికిరాని వస్తువులు ఇతర కాగితాలు,ప్లాస్టిక్ కవర్లు,వస్తువులు పారేయడం తో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని,ఆ ప్రాంతంలో ముక్కు మూ సుకుని నిలబడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికా రులు, ప్రజా ప్రతినిధులు పేరుకు మాత్రమే ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. తరువాత పారిశుద్ధ్యన్ని పట్టించుకునే వారే లేరు. ఇదిలా ఉండగా షాపుల యజమానులు, నివసిస్తున్న కుటుంబాలు వ్యర్థాలను ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ వేస్తుడటంతో దుర్వాసన భరించలేకపోతున్నామని కాలనీ వాసులు చెబుతున్నారు. సమస్యపై సర్పంచ్, పంచాయతీ అధికారులకు ఫిర్యాదుచేసినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని మండిపడుతున్నారు. దీనికి తోడు మురికి కాలువలో కూడా చెత్త పేరుకుపోయి ముర్గం దభటంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారంతో నిండడంతో ఈ పరిస్థితి నెలకొందని తెలిపారు. మురుగు కాల్వలు, పడకేసిన చెత్తను శుభ్రం చేస్తే సమస్య పరిష్కార మవుతుంద న్నారు. ప్రజల అవస్థలు, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని బుర్దపేట అయ్యప్పస్వామి దేవస్థానంలో జగదీష్ శివస్వామి ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మున్సిపల్‌చైర్మన్ దంపతులు బీఎస్ కళావతికేశవ్ స్వామివారికీ రుద్రాభిషేకం, ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం అర్చకులు చైర్మన్ దంపతులకు మహామంగళహారతి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ.. గద్వాల పట్టణ ప్రజలు అందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు ఈ పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహా శివరాత్రి రోజున స్వామి వారి ఉపవాస దీక్షలో పట్టణ ప్రజలు అందరూ భక్తితో స్వామివారిని కొలిచి మీ కోరికలు నెరవేరాలని ప్రజాలందరూ ఆయు రారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడుని కోరుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.



కనుల పండువగా స్వామివారి కల్యాణోత్సవం


ధన్వాడలో..

- **అధిక సంఖ్యలో హాజరైన భక్తజనం**

నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని రేవల్లిలో శ్రీ శివరామాంజనేయ ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శకటోత్సవాన్ని స్థానిక సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడితోపాటు గ్రామ పెద్దలు, యువకులు, వార్డ్ సభ్యులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వ హించి.. పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు. తెల్లవారితే ఆదివారం ఉదయం స్వామివారి ఊరేగింపు.. రథోత్సవం ఉంటుందని.. రథోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ శాంతకుమారి రవీందర్, మండల ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, రమేష్, దేవాలయ చైర్మన్ సాయిలు, నర్సింహ, శ్రీకాంత్, బాలరాజు, షఫీ, బాల్‌నాగయ్య, మాజీ సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రాంరెడ్డి, గెల్వలయ్య, కుమ్మరిశేఖర్, ఫరీద్, ఆయూబ్‌పాషా, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : శివరాత్రి పర్వదిన సందర్భంగా శనివారం శివపార్వతుల కల్యాణోత్సవం వేద పండితులు కనుల పండువగా జరిపించారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులతో శివాలయాలు కిటకిటలాడిపోయాయి. మండల పరిధిలోని మారేపల్లిసమీపంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని పూజారులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా అప్పాజీపల్లిలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని వేదవిశ్వనాథ మందిరం నుండి అప్పాద్రి గుట్టపైకి ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో శివపార్వతుల కల్యాణోత్సవం వేదపండితుల మంత్రోచ్చారణలతో క ల్యాణోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ జల్లితిరుపతమ్మరమేష్ దంపతులు క ల్యాణోత్సవంలో కూర్చున్నారు. తిమ్మాజిపేటలోని శ్రీ శివరామాంజనేయ ఆలయం లో స్వామి భక్తిశ్రద్ధలతో జరిపించారు. సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ కవిత దంపతు లు చేతుల మీదుగా కల్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు. నేరెళ్లపల్లి, ఆవంచ, గొరిట, చేగుంట గ్రామాల్లోని శివాలయాలలో స్వామివారి కల్యాణో త్సవాలను నిర్వహించారు. స్వామివారి దర్శనంకోసం భక్తులు శివాలయాలకు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా గ్రామాల్లోని స్వామి వారి కల్యాణంలో తిలకించేందుకు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తరలి వచ్చారు. డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మారేపల్లిలో స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దకొత్తపల్లి : శివరాత్రి పండుగను పురస్కరించుకొనిమండల కేంద్రంలోని శివాలయంలోనూ, దేవుని తిరుమలాపూర్ గ్రామంలోని శివాలయంలోనూ శివపార్వతుల కల్యాణోత్సవం కనుల పండుగా నిర్వహించారు. జాతర చివరి రోజు కావడంతో శివరాత్రి పండుగా రావడంతో దేవుడు తిరుమలాపూర్ దేవాలయాలు భక్తులతో కిటకిలాడాయి. దేవుని తిరుమలాపూర్‌లో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో, కోడేరు మండలంలోని బాబాయిపల్లి, తీగలపల్లి, పసుపుల, పెద్దకొత్తపల్లిమండలంలోని వెన్నచర్ల, నక్కలపల్లి, ఆదిరాల, ముష్టిపల్లి, మరికల్,పెద్దకారుపాముల తదిత గ్రామాల్లో నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి కల్యాణాలను తిలకించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం పుట్టశివ భక్తుల కు అన్నదానం చేశారు. అదేవిధంగా మండలంలోని పోతులూరి వీరబ్ర హ్మేంద్రస్వామి కల్యాణోత్సవం విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిం చారు. భక్తులు అధికసంఖ్యలో వచ్చి కల్యాణాన్ని తిలకించి మొక్కులు తీర్చుకున్నారు.

ధన్వాడ: శివాలయంవద్ద మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవం అశేషజనవాహిని మధ్య వేదపండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని పాతపల్లి గ్రామశివాలయం వద్ద ఏర్పాటు చేయనున్న ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు ఆ గ్రామానికి చెందిన డింశప్పోళ్ల పెద్ద భీమప్ప మరియు గోవిందమ్మ, ఇద్దరు చెరొక రూ. లక్షా చొప్పున మొత్తం రూ. లక్షలు శనివారం శివాలయ కమిటీ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా శివాలయ ప్రాగణంలో వారిని శాలువతో సన్మానించారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం 24న నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : చెంచుల ఆచారాలను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా భౌరాపూర్‌లో మల్లికార్జునస్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శివరాత్రి పర్వదినాన ఆదివాసీల ఆరాధ్య దైవం మల్లికార్జున స్వామివారి కల్యాణాన్ని శనివారం భౌరాపూర్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించగా అమ్మాయి తరపున పెళ్లిపెద్దలుగా ఎమ్మెల్యే సతీమణి అమల వ్యవహరించగా స్వామివారి తరపున చెంచుపెద్ద శంకరయ్య వారిసతీమణి రామేశ్వరి పెళ్లి పెద్దలుగా పాల్గొన్నారు. ఈ వేడుకను అధికారులు, చెంచులు కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి తరపున చెంచు పెద్దలు అమ్మాయి నుంచి కట్నకానుకలు అడిగారు. చెంచులకు ఆదివాసీల భవన్ మంజూరు చేయాలని, కృష్ణా నదిలో చేపలు పట్టుకునేందుకు అవకాశం కల్పించాలని, ఎస్టీ రిజర్వేషన్లలో ఇతరులను చేర్చొద్దని కోరారు. ఉమామ హేశ్వరం, మద్దిమడుగు ఆలయాలు ఆదివాసీ క్షేత్రంలో ఉన్నందున ఆదివాసీలకు ట్రస్ట్ కమిటీలో ప్రాతినిథ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీడీవో అనిల్‌ప్రకాష్, కొండనాగుల, సర్పంచ్ రేవతి, సార్లపల్లి సర్పంచ్‌మల్లికార్జున్, తోకలబాల గురువయ్య, మల్లయ్య, నిమ్మలశ్రీను, డీడబ్ల్యూవో వెంకటలక్ష్మి, డీఆర్‌డీవో నర్సింగ్‌రావు, డీపీఆర్‌వో సీతారాం, డీఎస్పీ కృష్ణ కిషోర్, ఆర్‌డీవో పాండునాయక్, లింగాల తాసిల్దార్ మునిరుద్దీన్ పాల్గొన్నారు.


అచ్చంపేట రూరల్‌లో..

ఉండవల్లి: శనివారం మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి కవిత మండల పరిధిలోని మాజీ ఎమ్మెల్యే చల్ల వెంకట్రాంరెడ్డి శివరాత్రి పర్వదిన సందర్భంగా చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలుచేసి మొక్కలు తీర్చుకున్నారు. పుల్లూరులో చల్ల వెంకట్రాంరెడ్డి స్వగ్రామంలో జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యే అబ్రహం జోగులాంబ దర్శనంతరం పాలుపంచుకున్నారు. పూలమాల శాలువాలతో ఎమ్మెల్సీ కవితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలోని గట్టునెల్లికుదురులో శనివారం శివాలయంవద్ద మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవం అశేషజనవాహిని మధ్య వేదపండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేఖబాలగౌడ్, గట్టునెల్లికుదురు సర్పంచ్ సుగుణబాబుగౌడ్, వార్డు సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఇడ్లూరులోని లింగేశ్వరస్వామి వారిని ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలుచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ, అరవింద్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, నరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


తెలకపల్లిలో..


ఊరుకొండలో..


తిమ్మాజిపేటలో..


పెద్దకొత్తపల్లిలో..


ఉండవల్లిలో..


తెలకపల్లిలో..


ఊరుకొండలో..

రేపు మండల సమావేశం

నవతెలంగాణ- బిజినేపల్లి.

మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 20న ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నా సమావేశానికి మండలంలోని గౌరవ ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు జెడ్పీటీసీలు, సర్పంచులు, మార్కెటింగ్ చైర్మన్, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉదయం 10.30 గంటలకు విధిగా హాజరు కవాలని ఎంపీడీవో కృష్ణయ్య శనివారం ఒక ప్రకటనలలో తెలిపారు.

ఏకగ్రీవ పంచాయతీలకు అందని నజరానా..!

- **మూడేళ్లుగా సర్పంచులు ఎదురుచూపులు**

నవతెలంగాణ- అచ్చంపేట

మూడేళ్ల క్రితం గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా గ్రామపంచాయతీలకు సర్పంచ్ లను ఎన్నుకున్న గ్రామపంచాయతిలకు ప్రోత్సాహ నిధులు కేటాయిస్తామని ప్రకటించింది.. మూడేళ్లు గడుస్తున్నా ప్రోత్సాహక నిధుల కోసం సర్పంచులు ఎదురుచూస్తున్నారు.. గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైతే ప్రోత్సాహం కింద ఒక్కొక్క గ్రామపంచాయతి కి రూ.10 లక్షలు మంజూరు చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది..నాగర్ కర్నూలు జిల్లాలో 461 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 70 గ్రామపంచాయతీలకు సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని ఉద్దేశంతో ఎన్నికలు లేకుండా గ్రామస్తులందరూ చర్చించుకుని ఏకగ్రీవమైతే ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇస్తుందని పెద్దలతో సమక్షించి ఏకగ్రీవం చేసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధులతో గ్రామంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవచ్చని ఉద్దేశంతో ఏకగ్రీవం చేసుకున్నా గ్రామస్తులకు నిరాశ మిగిలిందని చెప్పవచ్చు. నిధుల కోసం ఎదురుచూస్తూ.. ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు , సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. గ్రామపంచాయతీకి రూ.10 లక్షల చొప్పున 70 పంచాయతీకు రూ.7 కోట్ల రూపాయలు జిల్లాలోని ఏకగ్రీవ పంచాయతీలకు రావాల్సి ఉంది.. జిల్లా పంచాయతీ అధికారులు మాత్రం గత మూడేళ్లుగా నిధులు వస్తాయంటూ చెప్పుతున్నారు. ప్రభుత్వం కొత్తగా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. చాలా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాలు అంగన్ వాడీ సెంటర్లలో, పాఠశాలలలో నిర్వహిస్తున్నారు. కొత్త భవనాలు లేకపోవడంతో గ్రామపంచాయతీ రిజిస్టర్లు భద్రపరచడం కూడా సమస్యగా మారిందని సర్పంచులు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు ఇవ్వక పోగా.. గ్రామపంచాయతీలకు సంబంధించిన జిల్లా పంచాయతీ అధికారుల ద్వారా నిధులను దారి మళ్లించారని విమర్శలు ఉన్నాయి. అదేవిధంగా జిల్లాలో కార్యదర్శుల డిజిటల్ కి (సంతకం) కంప్యూటర్ అపరెటర్ వద్ద ఉంటున్నాయి.దీన్ని అసరగా చేసుకున్నా అపరెటర్లు పంచాయతీ నిధులను సొంత ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్ చేసుకుంటున్నారని తెలుస్తుంది.

నిరాశతో ఉన్నాం

ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఇచ్చే ప్రకటించిన ప్రోత్సా నిధులు 10 లక్షలు మంజూరు చేయాలి. నిరాశతో ఉన్నాం. కొత్తగా ఏర్పాటు అయిన గ్రామపంచాయతీలకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయి. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని ఉద్దేశంతో గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిధులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

-దేశ్యానాయక్ సర్పంచ్ , నర్సాపల్లి

నిధులు రాలేదు..

ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీలకు రూ. 10. లక్షలు ఇస్తామని ప్రకటించింది. కానీ నిధులు మంజూరు కాలేదు. ప్రభుత్వ నిధులు మంజురు చేయగానే జమచేస్తాం.

- జిల్లా పంచాయతీ అధికారి, కృష్ణ

ఇకపై ఆన్ లైన్ ద్వారా పోస్టల్ ఖాతాలు

- ప్రజలకు మరింత చేరువయ్యేలా తపాలా శాఖ అడుగులు
- సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్స్పెక్టర్ పిలుపు



నవ తెలంగాణ -ఊట్కూర్

ఇప్పటికే వివిధ రకాల స్కీంలతో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న తపాలా శాఖ వారికి మరింత చేరువయ్యేందుకు నడుంబిగించింది. పోస్టాఫీసుకు రాకుండానే వారి ఇంటి వద్దనే ఆన్‌లైన్ ద్వారా పోస్టల్ ఖాతాతెరుచుకునే వెసలుబాటు కల్పించిం దని పేట సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. పోస్టాఫీస్‌కి వెళ్లకుండానే మీ ఇంటి వద్దనే ఉండి పోస్టాఫీసు ఖాతా ఓపెన్ చేయాలనుకునే వారు పోస్టు అనే అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొని దాని ద్వారా వారి చిరునామా, ఇతర వివరాలు నమోదు చేసి "సర్వీస్ రిక్వెస్ట్" రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. సర్వీస్ రిక్వెస్ట్ వచ్చిన వెంటనే సంబంధిత పోస్ట్‌మాన్ మీ ఇంటివద్దకు అకౌంట్ ఓపెన్‌చేసేం దుకు అవసరమైన అప్లికేషన్ ఫామ్‌తీసుకొచ్చి వాటిని పూరించడం లో మీకు సహకరించి పూరించిన అకౌంట్ ఓపెనింగ్ అప్లికేషన్, డబ్బులు మీ వద్దనుంచి సేకరించుకుని పోస్టాఫీస్ లో అందజే స్తారని పేర్కొన్నారు. పోస్టాఫీస్‌లో అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత సంబంధిత పోస్ట్‌మాన్ మీ ఇంటి వద్దకు వచ్చి మీకు పాస్‌బుక్ అందజేస్తారన్నారు. ఈ సేవకు ఎలాంటి అదనపు రుసుం ఉండదని తెలిపారు. ఇప్పటికే పోస్ట్ ఆఫీ స్‌సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉన్న ఖాతాదారులు ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆన్లైన్‌లో రిక్కరింగ్ డిపాజిట్, టైం డిపాజిట్ ఫిక్స్ డిపాజిట్ పబ్లిక్‌ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు ఓపెన్ చేసుకొనే అవకాశం ఉందని వివరించా రు. ఈ అవకాశాన్ని పేట సబ్‌డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.